R egd. No. H 18.

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 12-1-73

**ఆల్విటాల్**

నరముల పటుత్వము, రక్తపుష్టి, వీర్యశక్తి కలిగించు నూతన టెబ్లెట్లు వొసంగును.

220 మి. లీ. రూ. 5-90 లు

450 మి. లీ. రూ. 10-90 లు

అన్ని మందులషాపులలోను దొరకును.

☞ కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యస్. ఫార్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 1

**షా వాలెస్‌వారి**

నక్షత్రంమార్క్ పశువుల, కోళ్ల ఆహారము మావద్ద దొరకును టోకుగాగాని, చిల్లరగాగాని లభ్య యుండబడును.

**రైతుడిపో**

వారకాసు - నెల్లూరు

బ్రాంచి:

ట్రంకురోడ్డు - నెల్లూరు.

(క్రైం పోలీసుస్టేషను ఎదురుగా)

# రాష్ట్రపతి పాలనా? మంత్రివర్గ విస్తరణా?

కేంద్రప్రభుత్వ కార్యదర్శుల్లో ఒకరు, అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి ఒకరు హైదరాబాదు వచ్చి మూడు నాలుగు రోజులు మకాంచేసి పరిస్థితులు పరిశీలించిపోయారు. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ విజయవాడకూడా సందర్శించారు.

అంటే అటు అధికార దృక్పథంనుండి, ఇటు పార్టీ కోణంనుండి పరిస్థితులు తెలుసుకోడానికి, అవగాహన చేసుకోడానికి, అంచనా వేసుకోడానికి ప్రధానికి అవకాశం కలిగిందన్నమాట. ఈ అధికార-అనధికార రిపోర్టులమీద తీసుకోబోయే చర్యలు ఆధారపడి వుంటాయి.

ఆ చర్యలు ఏమిగా వుంటాయంటే శాసనసభను కొంతకాలం సస్పెండుచేసి, రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టబడవచ్చుననే వూహాగానాలకు దారితీసింది. హిందూ పత్రిక రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబడవచ్చుననే వార్తను ప్రకటించింది. 'హిందూ' వార్తంటే, సిరాధారమైనదిగా వుంటదనే నమ్మకంవుంది. అందువల్లనే రాష్ట్ర అధికారవర్గాలలో కొన్ని కలవరం కలిగింది. కాని ముఖ్యమంత్రి, తదితరులు దీనివిషయమై ఢిల్లీనాయకులను అడిగా

**పరిశీలకుడు**

రగా, రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టే ప్రతిపాదనలేదని వారు చెప్పారని, అందువల్ల ముఖ్యమంత్రి తన మంత్రివర్గ విస్తరణ ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారని వార్త.

కేంద్రం రాష్ట్రపతిపాలన విధిస్తుందో లేదో దృఢంగా చెప్పగలవారెవరూ లేరు. కాని కేంద్రం వైఖరి, అంటే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వైఖరి- ఏ విధంగానైనా రాష్ట్ర సమైక్యతనునిల్పి, ముల్కీ బిల్లును అమలు జరపాలనే పట్టుదల కనపడుతుంది. ఆంధ్రప్రదేశ్ నేటిస్థితి ముఖ్యమంత్రి పి. వి. కంటే, ప్రధానికి ప్రతిష్ఠా సమస్యగా తయారైంది. ఎందుకంటే, ముందు వెనుకలు చూడకుండా వ్యతిరేకతను ఎదుర్కొని ముల్కీ బిల్లును పార్లమెంటులో పాస్ చేయించింది ఆమె. అందువల్ల దానిని అమలు జరిపే బాధ్యతకూడా ఆమెమీదనే పడింది. అమలు జరపలేకపోతే, తన నాయకత్వ బలహీనతను చాటుతుంది. కనుక రాష్ట్రపతిపాలన విధించవలసివచ్చినా, మరేచర్య తీసుకోవలసి వచ్చినా ఆమె వెనుదీయకపోవచ్చునని పరిశీలకులవూహ. అయితే, కేంద్ర హోం సెక్రెటరీగాని, శ్రీ చంద్రజిత్ యాదవ్‌గాని రాష్ట్ర విభజన అవాంఛ్యమేనని అభిప్రాయపడడానికి కారణం ఇదేనని వూహ. ముల్కీ

—తరువాత 6 వ పేజీలో

### కాలువలలో తేలిన

# రెండు శవాలు ఎవరివి?

రెండురోజులవ్యవధిలో నెల్లూరులో రెండుశవాలుతేలాయి. ఆ శవాలెవరివి అన్నదింతవరకూ తేలలేదు.

7 తేది మధ్యాహ్నం 2-30 గంటలప్పుడు వి. సి. విగ్రహం వెనుక వైపు ఉయ్యాలకాలవలో ఒక శవం కొట్టుకవచ్చింది.

8 తేదిసాయంకాలం అల్లీపురంవద్ద కోడూరుకాల్వలో ఒక శవం తేలుతూ వచ్చింది. ఈ రెండు శవాల చుట్టూ అనుమానాలు, అపవాదులు అల్లుక పోతున్నాయి!

2 తేది పోలీసు కాల్పుల్లో మరణించిన వారిసంఖ్య నాలుగుకాదు, ఇంకాఎక్కువ, చాలాఎక్కువ అని నమ్మేవారు, నమ్మటానికి వారు, ఆధారాలున్నాయని బల్లగుద్ది వాదించేవారు రోజురోజుకూ పెరిగిపోతుంటే, ప్రతి నిముషానికీ ఒక కొత్తవార్త, కొత్తసంఖ్య వినవస్తుంటే; రకరకాల పుకార్లు దట్టంగా కమ్ముకుంటుంటే- ఆ వాదనలకు,

**మా విలేఖరి**

ఆ వదంతులకు బలాన్ని చేకూర్చేవిధంగా తయారయ్యాయీ రెండుశవాలూ! పోలీసు కాల్పుల్లో మరణించినవారివే ఈ రెండు శవాలున్నూ అని నమ్మేవారు, ప్రచారం చేసేవాళ్లు కొందరు బయల్దేరారు. వాళ్ళ ప్రచారానికి ఆధారాలు లేకపోయినా నమ్మకంగా నమ్మేస్తున్నారు మరికొందరు!

—తరువాత 6 వ పేజీలో

పసిడిపంటల పెద్దపండుగ సంక్రాంతి

రైతాంగానికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

**కృష్ణ ఫెర్టిలైజర్స్**

కోవూరు (నెల్లూరుజిల్లా)

అన్నిరకాల ఎరువులు, తెగుళ్లమందులు దొరకును

ఫోన్ - ఆఫీసు : 81, ఇల్లు : 63

50 ఏండ్ల తర్వాత సోవియట్ యూనియన్ స్థితి?

# మానవత్వం తప్ప అన్ని సమకూర్చింది రష్యా!

రష్యా 50 ఏండ్ల తర్వాత–పొరబాటు సోవియట్ యూనియన్ జన్మించి అయిదు దశాబ్దాలైన తర్వాత– పరిస్థితి ఏమిటి? సోవియట్ రాజ్యం జరుపుకునే సాంవత్సరిక సంరంభం సందర్భమైపైన మీకు అవసరమవుతున్నది. (విప్లవానికి పూర్వం

చుండి జగన్నాథం

రష్యా. విప్లవానంతరం సోవియట్ యూనియన్)

సోవియట్ రాజ్యం ఉద్భవించడానికి పూర్వం 1872 లో Paris Commune (పారిస్ కమ్యూన్ అనగా పారిస్‌నగరంలో ప్రజారాజ్యం) జరిగింది. దీనికి పూర్వం 1798లో ఫ్రెంచి మహావిప్లవం జరిగింది. ఆ ఫ్రెంచి మహావిప్లవానికీ, రష్యా మహావిప్లవానికి మధ్యలో పారిస్ కమ్యూన్ వచ్చింది.

రొట్టె అడిగితే రాయి వచ్చిందనే కోపంతో క్రుద్ధులైన ప్రజా సముదాయపు నాయకులు రాజవంశాన్ని నిర్మూలించి ఒక ప్రజారాజ్యాన్ని నిల్పినారు. ఆ రాజ్యపు నాయకులు ఒకర్నొకరు చంపుకున్నారు. పిమ్మట విప్లవ రక్షకుడుగా నెపోలియన్ వచ్చాడు. తరువాత చక్రవర్తి అయినాడు. ఆ తర్వాత అతడు అగ్రరాజ్యానికి అధిపతి అయినాడు. ఆ పిమ్మట ఫ్రెంచి రాజ్యంలో అనేక మార్పులు వచ్చినవి. విప్లవంలో వచ్చిన మూడు నినాదాలు కొంతవరకు సఫలమైనవి. (ఆ నినాదాలు : స్వేచ్ఛ, సోదరభావం, సమానత్వం).

ఫ్రెంచి మహావిప్లవం పాశ్చాత్యరాజ్యాలన్నిటినీ, ఆ సీమలలోని ప్రజలను మేల్కొలిపింది. ప్రజారాజ్యాలు అనేకం ఏర్పడినవి.

కాని రష్యా ఆ రాజ్యాలలో చేరలేదు. పశ్చిమయూరప్ రాజ్యాలకంటే చాల వెనకబడి వుండెను. అక్కడ నూతనవిధమైన విప్లవం వచ్చింది. అది కార్చిచ్చువలె తన భావాన్ని వ్యాపింపజేసింది ఆ మోస్తరు రాజ్యాలు యూరప్‌లో రావడానికీ, ఆసియాలో రావడానికి చాలకాలం పట్టింది. అమెరికా, పశ్చిమయూరప్ ఈ ప్రభావాన్ని కొంత అనుభవించినా, ఈ వాదాన్ని పొందక, సాంఘిక సంక్షేమాన్ని, ప్రజాతంత్రవిధానాన్ని స్థిరపరచిన రాజ్యాలను పుట్టించినవి

1872లో పారిస్ కమ్యూన్ వచ్చిందని విన్నాం. అంతకు ముందు 1847 లో కమ్యూనిస్టు మానిఫెస్టో (కార్ల్‌మార్క్స్ ఫ్రెడరిక్ ఎంగెల్స్ మహామనీషులు ఒక అపూర్వ ద్వయం ఆ వ్రతానికి కర్తలు) వెల్వడింది. కార్మికుల ప్రపంచ సంస్థ ఒకటి వుండెను–దానిద్వారా అవశ్యం వెల్వడింది. దాని ప్రభావంద్వారా జన్మనిచ్చిన దేశాలలో కార్మికవిప్లవ వస్తుందనుకున్నారు. కాని, కార్మికులు అల్పసంఖ్యాకులై, వ్యవసాయ క్షేత్రంలోని సామాన్యజనం ఎక్కువగా వున్న రష్యాలో వచ్చింది. అందువలన దాని ప్రభావం ముందుకువెళ్ళిన పశ్చిమ యూరప్‌మీద కాక, వెనకబడిన యూరప్ ఆసియాలమీద పడింది. ఆతర్వాత ఆఫ్రికా లాటిన్ అమెరికామీద కొంచెంగా పడింది. క్రమేపీ తూర్పుయూరప్, ఆ శ్రేణి యా చైనా, ఉత్తరకొరియా, ఉత్తరకొరియా (ఆసియా), క్యూబా, (లాటిన్ అమెరికా) రాజ్యాలు ఎర్రనైనవి.

తూర్పుయూరోపియుగొస్లావియా ధ్వజమెత్తి నిల్చింది. రమేనియా అటు పిమ్మట ఆ దారినను సరించింది హంగరీలో మొదటి తిరుగుబాటు జయించిన పిదప,

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరులో కాంటాక్ట్ లెన్స్



'కాంటాక్ట్ లెన్స్' ను ఆర్. ఎల్. రెడ్డిగారికి చూపుతూ వివరిస్తున్న డాక్టరు పి. రఘురామరెడ్డి, ప్రక్కన పిల్లలడాక్టరు పి. శ్రీనివాసులురెడ్డి ప్రభృతులున్నారు.

# నెల్లూరు రోటరీక్లబ్బు కొత్త దత్తత


రోటరీ వ్యవహారాలెప్పుడూ జనాంతికంగా జరుగుతున్నట్లుంటాయి. కానీ నిజానికవెంత విశ్వసనీయంగా జరుగుతుంటాయో అంత వ్యయాబాహుళ్యంగా, సాధారణానికి కందుబాట్లో వుండేటివలె వుంటాయి. రోటరీక్లబ్బు సమాజంలో ఒక ఉన్నతవర్గానికి చెందిన వారికాలక్షేపం క్లబ్ అన్న అపోహ వుంటే వుండొచ్చేమోగాని, దాని క్రియాశీలమూ, కార్యక్రమ సరళిచూస్తే - ప్రజాసేవకోసం అంకితమైనామని అట్టకిరీటాలు పెట్టుకొని పూరేగే రాజకీయ జీవులకన్నా సవాలక్ష రెట్లు హెచ్చుస్థాయిలో ప్రజాసేవ చేస్తూందని ఒప్పుకోవాలి. 'Let us give a new look' అన్నది ఈ సంవత్సరం రోటరీ ఆదర్శం. ఇతర రోటరియన్లు 'గ్రామ దత్త స్వీకార పథకాల'తో పల్లెల్లోకి- కటిక చీకట్లో తడుములాడుకొంటున్న కుగ్రామాల్లోకి-వెళ్ళి, ఆ సాధారణంతో కలిసిపోయి, వాళ్ళ బాగోగులను పంచుకోవడం చూస్తుంటే; వాళ్ళ అభివృద్ధి చేపట్టున్న కార్యక్రమాలను గమనిస్తుంటే- 'Let us give a new look' అన్న లక్ష్యంతో పనిచేస్తున్నారా అనిపిస్తుంది.

నెల్లూరు రోటరియన్లు మూడేళ్ళ క్రితం పొదలకూరు రోడ్డులోవున్న చాలా చిన్న పల్లె- కొత్తూరును దత్తత తీసుకొన్నారు. దానికి విద్యుత్తునిచ్చారు; స్కూలునిచ్చారు; ఆరోగ్యమిచ్చారు, యింకా ఏవేవో సహాయాలు చేశారు. ఆ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అనలేముగాని తమ పరిధిలో చేయదగిందంతా చేశారు; వెలుగులోకి తెచ్చారు.

—కొరవ 7 వ పేజీలో


# మీకు గుర్తు చేసేందుకే

(వ్యక్తిగత విషయము)



మా దగ్గరకు వద్దామని. డ్యూటీలో వున్న డాక్టరును కలుసుకుందామని మీరు అనుకుంటున్నారేమో. ఇది మీకు గుర్తు చేసేందుకే! తప్పకుండా రండి.

తెలుసుకోవలసినవి మరికొన్ని విషయాలున్నాయేమో! అడపా దడపా అనుమానం వస్తోందేమో! మీకు తెలియకుండా ఏదో ఒక ఆలోచన మిమ్ములను బాధిస్తోందేమో. ఏదేమయినా డాక్టరును సంప్రదించటం మీకు తోడ్పడుతుంది.

దీని గురించి అవసరమయినంత మీరు చదివి ఉండకపోవచ్చు! అన్ని విషయాలు, అందులో మీ అంతరంగిక విషయాలు అచ్చుతో చర్చించే వీలులేదుకదా మరి. వృత్తిరీత్యా నిపుణునితో జరిపే చర్చలకు దీటయినది లేదు.

ఇప్పుడు
కుటుంబ
సంక్షేమ
కేంద్రాన్ని
సందర్శించటం
అవసరం

davp 72/458

# చిత్ర జగత్

## రెండేళ్లకొకసారి పదిమంది మగతారలు- పదిమంది ఆడతారలు

### మద్రాసులో ఫిలిం ఇన్‌స్టిట్యూట్

తెలుగు, తమిళ సినిమారంగాల్లో హీరో, హీరోయిన్ల కరువు ఎక్కువగావుంది. ఉన్న హీరోలతోగాని, హీరోయిన్‌లతో గాని వేగలేకపోతున్నారు. ఈ హీరోల పారితోషికాన్ని తగ్గించి, తమ ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలని కొంతమంది ప్రముఖ తమిళ నిర్మాతలు ఒక కౌన్సిల్ క్రింద ఏర్పడ్డారు. ఆ కౌన్సిలు సభ్యులు, తమ తమ చిత్రాలను విడుదల చేసేముందు, ఒకరికొకరు పోటీలేకుండా చూచుకుంటున్నారు.

ఈ మధ్య ఈ కౌన్సిల్ సభ్యులంతా కలసి నూతన నటీనటులు కావాలని పత్రికల్లో ప్రకటించారుకూడా. ఎన్నికైనవారికి శర్ఫికునిచ్చి, ఈ సభ్యులు తీయబోయే చిత్రాల్లోకి బుక్ చేసుకుంటామనికూడా ప్రకటించారు. ఈ కార్యక్రమం యిప్పుడు జరుగుతోంది.

ఈ పదిమంది హీరో వేషాలకే కాదు ఎన్నిక చేసుకునే సమయంలోనే ఫోటోలనుచూచి ఎవరెవరు ఎలాంటి పాత్రలకు ఉపయోగపడ్తారో పరిశీలించి ఎన్నిక చేస్తారట. ఇది కొంతవరకూ మంచిదే. దీనివల్లనైనా కొంతలాభం చేకూరవచ్చు.

వ్యవస్థకానికి ఈ స్కూలు నటనవరకే పరిమితమైంది- ఇప్పుడు అవసరమైంది కూడా యిదేగదా!

### కొడుకు - కోడలు

పద్మశ్రీపిక్చర్స్‌వారి 'కొడుకు-కోడలు' —కొరవ 8 వ పేజీలో

### బ్రహ్మానందరావు

ఇటీవలదాకా, ఫిలిం ఛేంబరువారికి కూడా వేడెక్కింది. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ నుంచి వస్తున్న నటీనటుల్ని చూచినతర్వాత, అలాంటి స్కూలును తామూకూడా స్థాపించాలని నిర్ణయించుకున్నారు. పూనా ఇన్‌స్టిట్యూట్ నుంచి యిప్పుడు తెలుగువారెవరూ రావటంలేదు. హిందీ నేర్చుకున్నవారే వెళ్తున్నారు. వారినే ఎన్నికచేసుకుంటున్నారు. దక్షిణాది భాషలవారికి అక్కడ ప్రవేశం దొరకటంలేదు. ఈ లోపాన్ని ప్రభుత్వం సవరించవలసివుంది. కాని దీన్ని పట్టించుకున్నవారెవరూలేరు. ప్రభుత్వంతో తగాపెట్టుకుని కాలహరణం చేసేదానికన్నా, తమ పనిని తామే చూచుకోటం మంచిదని ఫిలిం ఛేంబరువారు కావించి కార్యరంగంలోకి దూకారు.

నిర్మాత, ఛేంబరు కార్యదర్శి అయిన డి. వి. ఎస్. రాజుగారు కరెస్పాండెంట్‌గా ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌వాసి లండన్‌లో నటనలో శిక్షణపొంది రాజా రామదాస్‌ను ప్రిన్సిపాల్‌గా నియమించారు. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా మొదలైనవాటిలో సుశిక్షితులైనవారిని లెక్చరర్లుగా నియమిస్తున్నారు. దక్షిణాదిభాషలయిన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళాల్లో ఒక్కొక్క భాషకు ఒక్కొక్క లెక్చరర్ని, ఒక్కొక్క భాషలో పదిమందిపురుషులను, పదిమంది స్త్రీలను మొదటిదఫా విద్యార్థులుగా చేర్చుకుంటారు. ఇప్పటికిప్పుడే చాలామంది దరఖాస్తులను పెట్టుకున్నారు. ఈస్కూల్లో చేరదల్చుకున్నవారు కనీసం స్కూల్ ఫైనల్ అయినా చదివివుండాలి. ఇరవై అయిదు సంవత్సరాల వయసులోపున వుండాలి. ఈ కోర్సు రెండు సంవత్సరాలుంటుంది.

అంటే రెండేళ్ళకోసారి ఈ స్కూలు నుంచి పదిమంది మగతారలు, పదిమంది ఆడతారలు వస్తుంటారన్నమాట. అయితే

## ప్రశ్నోత్తరావళి

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి. కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు, టి. నగర్, మద్రాస్-17.

ఎస్. వి. నారాయణ గూడూరు

ఎన్. టి. ఆర్ చిత్రాలు పూర్తయినా విడుదల కావడంలేదు. కారణం?

★ ఆయన చిత్రాలు లోగడ అపజయం పొందటానికి కారణం వెంటవెంటనే విడుదల కావటమని ఆయన వుద్దేశం. అందుకని ప్రేక్షకులు ఆయన చిత్రంకోసం తపించిపోయే పరిస్థితి వచ్చేసరికి ఒకటి విడుదలవుతుంది. దీనివల్లనైనా ఆ చిత్రాలు విడుదలైతే మంచిదేగదా!

ఎం. సుధాకరరెడ్డి కురుగొండ

కాంతారావు యిటీవల చిత్రాల్లో కనపడ్డంలేదెందుకని?

★ ఈమధ్య 'ప్రజానాయకుడు'లో చూచాను. చాలా బాగున్నాడు. అలాంటి పాత్రలు ఆయనకు బాగుంటాయికూడా.

కె. రమేష్ నాయుడుపేట

నటీనటులు అడ్రసులు అడిగితే యివ్వనన్నారుమీరు. మాకు అల్లు రామలింగయ్య అడ్రసు కావాలి. ఎవరినడగాలి?

★ అల్లు రామలింగయ్యనే అడగండి.

బి. వెంకటేశ్వరరావు భల్వా(ఎం.పి.)

శోభన్‌బాబు కులంఅడిగితే మీరు చెప్పడానికిష్టంలేదన్నారు ఎందుకని?

★ కులాలతో నిమిత్తమేమిటి? ఈనాటి సినిమా వ్యక్తుల్లో ఆయనది అగ్రకులమే.

బి. కోటీశ్వరరావు నెల్లూరు

'ప్రజానాయకుడు' లో నాగభూషణం బ్రాందీషాపు ప్రారంభిస్తూ బ్రాందీవల్ల నాలుగు లాభాలున్నాయంటాడు తర్వాత వేరేదృశ్యం చూపుతారు. దీని అర్థం?

★ లాభాలు చెప్పడం సెన్సారు వారికి అభ్యంతరం.

ఎస్. మాల్యాద్రి జి. సి. పల్లె

'మాస్టర్‌కిలాడి'లో నటించిన, 'దత్తపుత్రుడు'లో పాడిన రమోలా ఒక్కరేనా?

★ ఒక్కరే.

టి. మురళీకృష్ణ ఆత్మకూరు

'శివపతరంగాలు'లో బిడియగా రామారావు, అనంత్‌గా నాగేశ్వరరావు, చంద్రంగా కృష్ణనటిస్తే బాగుంటుందికదూ?

★ అది చక్రపాణివల్లనే కాలేదు.

ఎస్. ప్రభాకర్ నెల్లూరు

అపారమైన అనుభవంకల్గిన సావిత్రి దర్శకురాలుగా దెబ్బతిన్నది. ఇక అనుభవంలేని నటించే ఒక స్త్రీయిని దర్శకత్వంలో విజయం పొందగలదా?

★ చెప్పలేం. అమె మళయాళంలో తీస్తున్న చిత్రం వాణిశ్రీ కన్నా మళయాళంలో విజయవంతమౌతుంది.

వి. ప్రభాకర్ నెల్లూరు

'ఒకనారి - వందతుపాకులు' సినిమా స్కోప్‌లో నిర్మించబడుతుందా?

★ లేదు.

ఎ. కోటీశ్వరరావు నెల్లూరు

'రాజమహల్ డి'లో రామకృష్ణ పాడిన పాటయే.?

★ స్టెల్లా మీద పాడిన 'గిజా. తెలసు కోండి'.

ప్రకాష్ సూళ్లూరుపేట

'పావురపపివాడు' లో గిజం నేమిమాన్ని కూల్చివేసినట్టు చెప్పిటి యిద్దారు. కాని గ్రంథంలో విమానం కాలిపోయిన దృశ్యంలో కట్టులు కనిపిస్తాయే?

★ నిజమైన విమానాన్ని కూల్చలేదు, నిర్మాత పూర్ణచంద్రరావు అదృష్టంతో చిత్ర నిర్మాణమే లేకుండా హాయిగా యిట్లో కూర్చుంటాడు



## వచ్చేటప్పుడు మీతోపాటు మీ భార్యను తీసుకురండి

మీ భార్యకు ఇప్పుడు మరింత మనోవికాసం కలిగింది

కుటుంబ నియంత్రణ కేంద్రంలో మీరు చెప్పినది వినేందుకు మేము సిద్ధంగా ఉన్నాం: మీ వ్యక్తిగత సమస్యలను తెలుసుకుని మీ వ్యక్తిగత జీవితంలో సహాయంగా ఉండే సలహాలు, ఇంకా ఎక్కువ సంతోషానికి దారితీసే సలహా లిచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మీరు దాపరికం లేకుండా మాతో మాట్లాడవచ్చు. ఏ ప్రశ్న అయినా, మీ మిత్రుల నడగడానికి సంకోచించే ప్రశ్నకూడా మమ్ముల నడుగవచ్చు.

మీతోపాటు మీ భార్యను తీసుకురావటం మంచిది. ఆమె కూడా లేడీ డాక్టరుతో మాట్లాడుతారు. మిమ్ముల నడగటానికి కూడా వెనకాడుతూ వచ్చిన సందేహాలను ఆమె నివృత్తిచేసుకోవచ్చు.

మీరు ఇంటికి తిరిగి వెళ్లినప్పుడు వివాహ జీవితము మీకు మరింత సంతోషదాయకంగా ఉంటుంది. ఎందుకంటే....



davp 72/459




వేదాయపాళెం గ్రామాన్ని నెల్లూరు రోటరీక్లబ్ దత్తతీసుకొన్న సందర్భంలో; ఎడమనుండి కుడికి– డాక్టర్ కె. మోహనరావు, సుంకు శంకర్, అల్లూరు ఆదిశేషారెడ్డి (గూడూరు), డాక్టర్. సి. వి. శాస్త్రి, శ్రీమతి భవాని అడప్ప, రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం. డి. అడప్ప, నెల్లూరు రోటరీ ప్రెసిడెంటు వి. సి. రుక్మాంగదన్, సెక్రెటరీ కె. గోపాలరెడ్డి, ఆంధ్ర బ్యాంకు ఏజంటు పి. మద్దుకృష్ణయ్య, డాక్టర్ రఘునాథసింగ్, పొమ్మెన సుబ్రహ్మణ్యం.

ఈ కార్యక్రమాలకు ముందు రొటేరియన్లు గవర్నరు సమేతంగా పాలిచర్ల నాగరాజుల పోస్టును సందర్శించి, రు 201 లు చెక్ విరాళంగా యిచ్చారు.

తర్వాత పెటేటోపల్ గ్రామ ఓరియంటు స్కూల్లో గవర్నరుగారికి ప్రత్యేక కేరింతాలతో, రంగురంగుల తోరణాలతో ప్రత్యేకమైన స్వాగతమిచ్చింది. ఈ రోటరీక్లబ్ ఆ స్కూలుకు ప్రతిసంవత్సరం రు 200 లు విరాళమిస్తుంది. ఆ చెక్ గవర్నరుగారు అందించారు. [illegible] విశాలంగా యిచ్చారు ఆర్. కె. [illegible] నుండి రోటరీ తరఫున స్కూలు బిల్డింగుకు కావలసిన రూపాయలు యిస్తామని శ్రీ ఆర్.కె. రెడ్డి ప్రకటించారు; అన్ని గదులకు ఫ్యాన్లు వేయిస్తామన్నారు.

తర్వాత 18–28 సంవత్సరాల మధ్య వయస్కులకు 'రోటరాక్టు'ను డాక్టర్ అడప్పా ప్రారంభించారు. విశ్వభారతి స్కూల్లో పసిపిల్లల 'ఇంటరాక్టు'ను కూడా ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ఈ 'ఇంటరాక్టు' వి. ఆర్. హైస్కూల్లో వుండింది. కానీ అది ఉత్సాహవంతంగా పనిచేయని కారణంతో విశ్వభారతికి మార్చారట.

రాత్రి రోటరీ వసంతైన విందుతర్వాత కస్తూరిదేవి విద్యాలయంలో సభ. రోటరీ అధ్యక్షుడు శ్రీ వి. సి. రుక్మాంగదన్ అధ్యక్షించారు. గవర్నర్ సతీమణి శ్రీమతి భవాని అడప్ప బహుమతులు బహూకరించారు. అనేక రోటరీక్లబ్ [illegible] వ్యాసరచన పోటీలు [illegible] మంచి మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతులు యిచ్చారు. రొటేరియన్ శ్రీ [illegible] రెడ్డి తన తండ్రి స్వర్గీయ [illegible] రామరెడ్డి స్మృత్యర్థంగా ప్రతియేటా రు 500 లతో ఒక 'ఎవరింగ్ టీచర్' (బెస్ట్ టీచర్) [illegible]. ఈ యీ సంవత్సరం ఒక పేదవిద్యార్థికి యిచ్చారు.

చిరకాల గవర్నర్ డాక్టర్ అడప్పా మాట్లాడుతూ శ్రీ ఆర్.కె. రెడ్డి దాతృత్వాన్ని శ్లాఘించారు. మంగళూర్లో తమ హాస్పిటల్ యెదురుగా ఒక దాత నెలకొల్పారట. ఖరీదైన మందులన్నీ ఆయన వుచితంగా యిస్తారట. లక్షలకొలది దానం చేస్తున్న ఆయన యిప్పటికీ గుప్తదాతగానే వుండిపోయారట. రోటరీ కార్యదర్శి శ్రీ కె. గోపాలరెడ్డి వందనాలు చదివారు. సభానంతరం ఒక బ్లైండ్ జిల్లాజడ్జి శ్రీ ఎం. వి. ఆర్. శాస్త్రి, ఆయన కుమారుడు ప్రభాకర్ షేక్స్‌పియర్ 'కింగ్‌లియర్' నుండి ఒక సన్నివేశం హృద్యంగా ప్రదర్శించారు.

ఉదయం నుండి రాత్రి బాగా పొద్దుపోయేదాకా రోటరీ కార్యక్రమాలు వరుసగా, వైభవంగా జరిగాయి.

## రోటరీదత్తత

(5 వ పేజీతరువాయి)

ఇప్పుడు వేదాయపాళెంను దత్తత తీసుకొన్నారు మన రొటేరియన్లు. వేదాయపాళెం పేదగ్రామం. ఊరుచిన్న! నెల్లూరికి రెండుమైళ్ళ దూరంలోనేవున్నా యింత వరకూ కరెంటుకూడా లేదు!

గత 19 తేదీ రోటరీ డిస్ట్రిక్టు గవర్నర్ డాక్టర్ ఎం.డి. అడప్ప నెల్లూరు విచ్చేసిన కార్యక్రమంలో వేదాయపాళెం దత్తస్వీకార మొకటి. మంచినీటి పథకానికి ఆయన శంకుస్థాపనచేశారు. ఊరి బావికి కరెంటు తెచ్చి, పైపులు వేయించబోతారట. అందుకు రెండుమూడు వేలు ఖర్చవుతుందట. కో-ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్‌లో ఒక ఉచిత వైద్యశాలను నెలకొల్పారు. వేదాయపాళెంకు కూడా ఆ వైద్యశాల అందుబాటయ్యేట్టు చేస్తామన్నారు. ఈ రెండు పథకాల్లో ప్రస్తుతం ప్రారంభిస్తే, మూడేళ్ళ దత్తత కాలపరిమితిలో మరి కొన్ని పథకాలను కూడా తీసుకొని నెరవేరుస్తుందట.

స్పిన్నింగ్‌మిల్స్ కాలనీలో ఇందుకూరుపేట సమితి తరఫున ప్రకాశం శత జయంత్యుత్సవాల సందర్భంగా ఒక చిన్న పూరిపాకలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయబడింది. ఆ స్కూలుకొక మంచి బిల్డింగు కట్టించడానికి సమితి, స్పిన్నింగు మిల్స్, రోటరీక్లబ్బు సమిష్టిగా తల పెట్టాయి. సమితి రు 7500 లు; సమితి, రోటరీ చెరి రెండున్నర వెయ్యి విరాళా లిస్తాయట. రోటరీ తరఫున రెండున్నర వెయ్యి చెక్ గవర్నర్ డాక్టర్ అడప్పా స్పిన్నింగ్‌మిల్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కృష్ణమూర్తికి అందచేశారు; భవనానికి శంకుస్థాపన చేశారు. కలెక్టరు శ్రీ పార్థసారథి రోటరీ అధ్యక్షుడు శ్రీ వి. సి. రుక్మాంగదన్, ఇందుకూరుపేట సమితి రాజా శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. ఆ స్కూలుకు 'ప్రకాశం సమితి, రోటరీ ప్రాథమికపాఠశాల' అని నామకరణం చేశారు.

రోటరీ తరఫున కాలనీలో ఒక ఉచిత వైద్యశాలను కలెక్టరు శ్రీ పార్థసారథి ప్రారంభించారు. ప్రారంభించడమేగాక, ఒక వెయ్యిరూపాయలు విరాళం కూడా ప్రకటించారు. ఈ వైద్యశాల ఎక్విప్‌మెంటు స్పిన్నింగ్ మిల్స్‌వారు సమకూరుస్తారట. ప్రతి శుక్ర, ఆదివారాల్లో రోటరీతరఫున డాక్టర్లువెళ్ళి ఉచితంగా రోగులను చూస్తారట. పైగా మందులుకూడా వుచితంగానే యిస్తారట.



# కుటుంబ నియంత్రణ

## గురించి మీకు సమగ్రంగా తెలుసునా?

తెలిస్తే ఇది చదవ నవసరం లేదు. తెలిసినా ఆమలులో పెట్టని వారిలో మీరు ఒకరయితే ఇది చదవాలి.

కొద్దిగా తెలిసి, అందువల్ల దానిని అవలంబించకపోయినవారయితే మమ్మలను కలుసుకోండి. మీ ప్రశ్నలకు సమాధానాలిచ్చేందుకూ మీ అనుమానాలు తీర్చేందుకు సందేహాలు పరిష్కరించేందుకు మేము ఉన్నాము.

డాక్టరు మీ సమస్యలు తెలుసుకుని, మీకు తగిన సలహాలిస్తారు. మీరే ప్రశ్న అయినా అడగవచ్చు.




davp 72/460

మా ప్రథమ వార్షికోత్సవసందర్భమున
శుభాకాంక్షలు

ఊర్వశి శిల్కు
షో రూము

ట్రంకురోడ్డు - నెల్లూరు.

మావద్ద:

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరం, ఆరణి-పట్టుచీరలు, 100% టెరీన్, 644 నైలక్సు, చినాన్, షిఫాన్ ప్రింటు చీరలు, ఫుల్‌వాయిలు, రూబియా వాయిల్, హకోబా చీరలు, వరయూరు, మాధవరం, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, జరీ నేతచీరలు, టెరీన్, టెరికాటన్ షర్టింగులు, సూటింగులు, యింకా యెన్నో క్రొత్త డిజైన్లలో వచ్చియున్నవి.

మా నూతన వస్త్రాలయమునకు
విచ్చేయ ప్రార్థన.

టాటామిల్లు - అప్రూవ్డ్ షో రూము

B. K. Saries Special Arrived.



మా ఖాతాదారులందరికి సంక్రాంతి
శుభాకాంక్షలు

డి. సి. యం. చీరలు

అందంలోనూ, నాణ్యతలోనూ మరియు
మన్నికలోనూ పేరెన్నికగన్నవి

డి. సి. యం. చీరలు

మీ అభిరుచులకు అనుగుణంగా, ఆకర్షణీయమైన డిజైన్లలో
ట్రింకా రూబియా, ఫుల్ వాయిల్, హాఫ్ వాయిల్
మరెన్నోరకాల చీరలు వచ్చినవి.

ఇవిగాక పాప్లిన్, మెటాడర్, స్కిప్పర్, టెరికాట్ సూటింగులు, షర్టింగులు పేరెన్నిక గన్న డి. సి. యం. టవల్సు, ఫర్నిషింగ్సు గలవు

ఒక్కసారి మా షో రూమును దర్శించండి డి. సి. యం. బట్టలు అన్నివిధాలా సాటిలేనివని రుజువుకాగలదు.
మిల్లుధరలకే లభించగలవు.

డి. సి. యం. షో రూము

ట్రంకురోడ్డు - నెల్లూరు.




వేణుగాన విశారద
శ్రీ నందగిరి రామచంద్రరావు
1-1-73 తేది రాత్రి 12 గంటలకు తన 58 వ ఏట స్వర్గస్థులైరి. ఆయనకు ఇరువురు కుమారులు. వీరు, ప్రఖ్యాత వేణుగాన విద్వాంసులు, వేణుగాన శిరోమణి శ్రీ పల్లడం సంజీవరావుగారి శిష్యులు.


వేలమునోటీసు

మిల్లుకు ప్రత్తి ఉత్పత్తిదారులు అమ్మిన ప్రత్తిని గ్రేడుచేయగా వేరుచేయబడి వాడుటకు లాభికిరాని షుమారు 1800 కిలోగ్రాముల ప్రత్తిని 19-1-73 తేది మధ్యాహ్నం 3 గంటలకు మిల్లు ఆవరణములో వేలము వేయబడును.
వివరములు, షరతులు, మిల్లు ఆఫీసునుండి పొందవచ్చును.

మేనేజింగ్ డైరెక్టరు,
నెల్లూరు కో-ఆపరేటివ్
స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,
యిండస్ట్రియల్ ఎస్టేటు ఎదుట,
నెల్లూరు-3.



మా ఖాతాదారులకు
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
సందర్భమున
మా
హృదయపూర్వక
శుభాకాంక్షలు
★
సిటీ డ్రెసెస్,
నెల్లూరు
444.


సోంపేట డి. ము. కోర్టులో
S. C. 22/66 O. B. P. 70/72
రఘుమణి పాణిగ్రాహి -వాది (డి. హో)
నవర కిర్షనా -ప్రతివాది (జె డి)

ఈ నెంబరు డిక్రీపైకం వగైరా సొమ్ము వసూలు నిమిత్తం ప్రతివాది తాలూకు యీ దిగువ వివరించిన స్థిరాస్తి పై కోర్టులో తే 29-1-73 దిని ఉదయం 11 గంటలు నుండి సాయంకాలం 5 గంటలు వరకు వేలంకాబడును. పాటదార్లువచ్చి పాడుకో తమ్మున.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా మందసా సబ్ డి॥ వారి యిలాకా సోంపేట తాలూకా టీపి గ్రామములో డి. పి. నెం. 62, యస్. నెం 18/2 య 0-96 సెంట్లు మెట్టుభూమి. శిస్తు రూ 2-35 లు. కిమ్మతు రూ 800-00 లు. తూ॥ గవర్నమెంటు బంజరు, ద॥ రఘుమణిపాణిగ్రాహి వగైరా మెట్లు, ప॥ గవర్నమెంటు బంజరు, ఉ॥ ఒరిస్సా బౌండరీ, యిస్తిహారు ఖొగట్టాలు వాదితరపు అడ్వొకేట్‌గారి ఆఫీసులో దొరుకును.

—ఎస్. సి. పట్నాయక్
వాదితరపు అడ్వొకేటు.


FOR

PONGAL

ARRIVED NEW DESIGNS

BOMBAY DYEING
Phone: 1039

GWALIOR SUITING
TERENESHO

Twin Show Rooms
Trunk Road,
Nellore.



కామధేను శిల్కు

(APPROVED RETAIL CALICO SHOW ROOM)
న్యూ టెక్స్‌టైల్స్ షో - రూము
చిన్నబజారు (Tel: 946) నెల్లూరు.

మీ అభిరుచులకు అనుగుణంగా నాగరిక డిజైనులలో
అన్నిరకములు తెప్పించియున్నాము.

కంచి - కొళ్ళేగాల్
ధర్మవరం - బెనారస్
ఔరంగాబాద్ - వరయూర్
మాధవరం - మధుర
కోయంబత్తూరు - కోడంబాకం

గ్వాలియర్, కాల్‌సిల్కు, బొంబే డైయింగ్,
మఫత్‌లాల్ బెంగాల్ సూటింగులు
షర్టింగులు, ధోవతులు.

"సిత్రూ టెరీకాట్ షర్టింగు" మావద్దే దొరుకును

దయచేసి ఒకసారి విచ్చేయండి. అందరి కోర్కెలు తీర్చగల
కామధేనువు అని రుజువుకాగలదు.


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A. P.)